సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం । 4 । మే । 2024



శ్రీవారికి వారాంతపు పూజలు

రుషికొండలో శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వారాంతపు పూజలు ఘనంగా జరిగాయి.



ఘనంగా క్షీరాభిషేకం

విశాఖ: నగరంలోని బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం ఘనంగా క్షీరాభిషేక సేవ నిర్వహించారు.



వేడుకగా కల్యాణం

రాంబిల్లి: పంచదార్ల పుణ్యక్షేత్రంలో కల్యాణ వినాయకుని ఆలయంలో సిద్ధిబుద్ధి సమేత కల్యాణ వినాయకుని కల్యాణం నిర్వహించారు.

న్యూస్‌రీల్

పోస్టల్ బ్యాలెట్ సెంటర్ ఏర్పాటు



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి అభిషేక్

అరకులోయ రూరల్: అరకు పట్టణంలోని కంఠభంసుగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ సెంటర్ ఏర్పాటు చేసినట్టు అరకు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి అభిషేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4 నుంచి 8వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న 2,145మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేశారని చెప్పారు. ఇతర జిల్లాల ఉద్యోగులు 740 మందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించమన్నారు. వీరంతా అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకుని పటిష్టమైన ప్రజాస్వామ్యానికి పునాదులు వేయాలని కోరారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఈ నెల 4,5 తేదీల్లో హోం ఓటింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నామన్నారు. దరఖాస్తుదారుల్లో అర్హులైన 85 ఏళ్ల వయసు పైబడిన 46మంది వృద్ధులు, వికలాంగులకు ఓటు హక్కు వినియోగించుకునేలా మూడు బృందాలను ఏర్పాటుచేశామన్నారు. ఈ అవకాశాన్ని వారంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పోస్టల్ సిబ్బందితో పింఛన్ నగదు బట్వాడా

- అరకు సబ్ డివిజన్ పోస్టల్ ఐపీవో ఉపేంద్ర



పింఛన్ నగదు అందజేస్తున్న పోస్టల్ సిబ్బంది

ముంచంగిపుట్టు: పోస్టాఫీసుల్లోని ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ (ఐపీపీబీ)ఖాతా ఉన్న వారికి పోస్టల్ సిబ్బంది ద్వారా సామాజిక పింఛన్ నగదు బట్వాడా చేస్తున్నట్టు అరకు సబ్ డివిజన్ పోస్టల్ ఐపీవో బి.ఉపేంద్ర తెలిపారు. మండలంలో 23 పంచాయతీల్లో బ్రాంచ్ పోస్టాఫీస్‌ల ద్వారా గత రెండు రోజులుగా జరుగుతున్న పింఛన్ పంపిణీని ఐపీవో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐపీపీబీ ఖాతా ఉన్న పింఛన్‌దారులందరికీ వారి గ్రామాలకు వెళ్లి నగదు అందజేసే విధంగా ముందుగానే బీపీఎంలు,ఏబీపీఎంలకు సూచించినట్టు చెప్పారు. ఐపీపీబీ ఖాతా ఉంటే పింఛన్ ఏ బ్యాంక్ ఖాతాలో నగదు జమ అయినా పోస్టల్‌శాఖ ద్వారా పొందవచ్చని చెప్పారు. కేవలం వంద రూపాయలతోనే ఐపీపీబీ ఖాతాను ప్రారంభించవచ్చని ఉపేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవోలు గోపాల్‌పడాల్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

6న ప్రధాని రాక

మహారాణిపేట: భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 6న అనకాపల్లి రానున్నారు. రాజమండ్రి నుంచి హెలికాప్టర్‌లో సాయంత్రం 5.30 గంటలకు అనకాపల్లి దరి రాజుపాలెం వస్తారు. అక్కడ నుంచి బహిరంగ సభ వేదిక వద్దకు రోడ్డు మార్గంలో వస్తారు. సాయంత్రం 5.45 గంటల నుంచి 6.35 గంటల వరకు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అక్కడ నుంచి రాత్రి 7.10 గంటలకు రోడ్డు మార్గం ద్వారా విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి 7.15కు ప్రత్యేక విమానంలో అహ్మదాబాద్‌కు బయలు దేరుతారు.

కొనసాగుతున్న అధిక ఉష్ణోగ్రతలు



కించుమండ రోడ్డులో చెట్టుకింద సేదతీరుతున్న ప్రయాణికులు

సాక్షి,పాడేరు: ఒకప్పుడు వేసవిలోను చల్లటి వాతావరణానికి పేరొందిన మన్యంలో ఈ ఏడాది ఎండ తీవ్రతకు ప్రజలు అల్లాడిపోతున్నారు. శుక్రవారం చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో 38డిగ్రీలు, పాడేరు మండలం మినుములూరులో 36 డిగ్రీలు, అరకులోయలో 35డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అధిక వేడిగాలులతో పశువుల కాపరులు, వివిధ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

- బాబు కక్ష.. పెన్షనర్లకు శిక్ష

రెండో రోజూ పడిగాపులు

పింఛనుదారుల కష్టాలు శుక్రవారం కూడా కొనసాగాయి. నగదు తీసుకునేందుకు బ్యాంకుల వద్దకు వెళ్లిన వారు సమస్యలు ఎదుర్కొన్నారు. చల్లగా నీడ పట్టున సేదతీరే తమ బతుకులను చంద్రబాబు ఎండలపాల్జేశారని మండిపడ్డారు. వలంటీర్ల ద్వారా చేతికే అందే నగదు కోసం ఇప్పుడు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చిందని వాపోయారు. మందులు సకాలంలో కొనుగోలు చేసుకునే వెసులుబాటు పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు.. పవన్ కల్యాణ్ తమపై కక్ష కట్టి అవస్థలు పాల్జేశారని.. నడిచే ఓపికే లేని వయసులో కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చిందని వారు ధ్వజమెత్తారు.

పడరాని పాట్లు



మండల కేంద్రమైన రాజవొమ్మంగికి చెందిన ఈమె పేరు గొల్లపల్లిఅచ్చియ్యమ్మ. ఈమె పింఛను నగదు యూనియన్ బ్యాంక్‌లో జమ అయింది. రెండు రోజులుగా మండుటెండలో ఇంటి నుంచి అర కిలోమీటరు దూరంలో ఉన్న బ్యాంక్ చుట్టూ పింఛను సొమ్ముకోసం తిరుగుతోంది. బ్యాంక్ ఖాతాకు ఆధార్‌కార్డు అనుసంధానం కాలేదని అధికారులు చెప్పడంతో రెండు రోజులుగా ఇబ్బందులు పడుతోంది. ప్రతి నెలా సవ్యంగా అందే పింఛను ఇప్పుడు చంద్రబాబు చేసిన పనివల్ల తాను ఇబ్బందులు పడుతున్నానని ఆవేదన వ్యక్తం చేసింది.



హుకుంపేటలోని బరోడా బ్యాంకు ఆవరణలో పింఛనుదారుల పడిగాపులు

- పింఛను నగదు కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు, వితంతువులు
- సాంకేతిక సమస్యల కారణంగా అందని నగదు
- రోజంతా బ్యాంక్‌ల వద్ద తప్పని నిరీక్షణ
- మండుటెండలో పడరాని పాట్లు
- వలంటీర్లు లేనందునే ఈ దుస్థితి అని ఆవేదన

సాక్షి,పాడేరు/రంపచోడవరం/రాజవొమ్మంగి: సామాజిక భద్రత పథకంలో ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దే పింఛను పొందే పండుటాకులు రెండు నెలలుగా నరకయాతన పడుతున్నారు. చంద్రబాబు కుట్ర రాజకీయాల వల్ల గత నెలలోను అష్టకష్టాలు పడ్డారు. వలంటీర్లు లేకపోవడంతో ప్రభుత్వం చొరవతీసుకుని గ్రామసచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంది. ఈ నెల కూడా పింఛనుదారులకు సమస్యలు ఎదురయ్యాయి. జిల్లాలో 1,27,435 మంది పింఛనుదారుల్లో 1.08,626మందికి చెందిన నగదును వారి బ్యాంకు ఖాతాల్లో అధికారులు జమ చేశారు. అయితే ఖాతాల్లో 70 శాతం వినియోగంలో లేకపోవడంతో పింఛను సొమ్ము పొందేందుకు సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. పింఛనుదారులు స్థానికంగా ఉన్న బ్యాంకుల వద్దకు వెళ్లినప్పటికీ పింఛను నగదు పొందలేకపోయారు. బ్యాంక్ ఖాతాలను పునరుద్ధరించే ప్రక్రియ కారణంగా పండటాకులు ఇబ్బందులు పడ్డారు.

- జిల్లా కేంద్రమైన పాడేరులో ఎస్‌బీఐ, యూబీఐ రెండు బ్యాంకులకు ఉదయాన్ని మండలంలో పలు గ్రామాల నుంచి పింఛనుదారులు భారీగా తరలివచ్చారు. చాలా ఖాతాలు వినియోగంలో లేనందున తిరిగి పునరుద్ధరించేందుకు ఆధార్, రేషన్, పాన్ కార్డు జెరాక్స్ కాపీలు బ్యాంకు సిబ్బంది అడగడంతో ఇబ్బందులు పడ్డారు. వాటికోసం మళ్లీ ఇళ్లకు వెళ్లాల్సి వచ్చింది. మినిమమ్ బ్యాలెన్సు నిమిత్తం రూ.500 మినహాయించి రూ.2500 ఇచ్చారని పింఛనుదారులు వాపోయారు. జిల్లా కేంద్రంలోని బ్యాంకుల్లో నగదు తీసుకునేందుకు వ్యయ ప్రయాసలకు గురయ్యారు. ఆటోల్లో వచ్చి వెళ్లినందున రూ.200 వరకు కేటాయించాల్సి వచ్చిందని.. చంద్రబాబు నిర్వాకం వల్లే ఈ దుస్థితి దాపురించిందని వారు ధ్వజమెత్తారు.

అనంతగిరి: మంలోని పింఛన్లకోసం వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.. వృద్ధాప్య, వితంతువు, దివ్యాంగులు, అన్ని కలిపి 6156 పింఛన్లకు గాను, 5311 పింఛన్లను లబ్ధిదారులు బ్యాంక్ ఖాతాల్లో జమచేయగా, 845 మందికి నేరుగా అధికారులు వెళ్లి పింఛన్ల అందించేలా చర్యలు చేపట్టారు. గురువారం, శుక్రవారం రెండురోజులుగా కాశీపట్నం ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద వృద్ధాప్య పింఛన్లకోసం వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోని వలంటీర్ వ్యవస్థద్వారా ఇంటింటికీ పింఛన్ల అందించేవారని, రెండు నెలలుగా పింఛన్ల సొమ్ముకోసం నరకయాతన అనుభవిస్తున్నామని, వృద్ధాప్య పింఛన్‌ధారులు ఆవేదన చెందుతున్నారు.



కాశీపట్నంలో ఎస్‌బీఐ బ్యాంక్‌కు భారీగా తరలివచ్చిన పింఛనుదారులు

చంద్రబాబు.. నీకు న్యాయమా



జగనన్న పుణ్యామాని ప్రతి **నెల వలంటీర్** ద్వారా ఇంటి **వద్దే పింఛన్** సొమ్ము **రూ.3వేలు** పొందేదాన్ని.ఆ **సొమ్ముతో** ఆర్థిక అవసరాలు తీర్చుకునేదాన్ని. **చంద్రబాబు** వైఖరి వల్ల ఈనెలలో పరిస్థితి దారుణంగా **ఉంది**. పింఛను సొమ్ముకోసం బ్యాంక్ **వద్దకు వెళ్లా**. ఖాతా వినియోగంలో లేనందున **సమస్య ఎదురైంది**.

– సీదరి బంగారమ్మ, రాప, హుకుంపేట మండలం

చాలా ఇబ్బందులు పడుతున్నాం



వలంటీర్ల సేవలు నిలిపి వేయడంతో పింఛన్లు తీసుకునేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నాం. కొండ ప్రాంతం నుంచి కాలినడకన మండల కేంద్రం రంపచోడవరంలోని బ్యాంకుకు వచ్చి పింఛను తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రతిపక్షాలు కుట్రలకు మాలాంటి పేదలు బలవుతున్నాం

– రామలింగయ్య, దుంపవలస, రంపచోడవరం మండలం

బ్యాంక్ చుట్టూ తిరుగుతున్నా



ప్రభుత్వం ప్రతి నెల ఇచ్చే రూ.3వేల పింఛను నగదు కోసం రెండు రోజుల నుంచి బరోడా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా. మా ఊరు నుంచి కొంత వరకు కాలినడకన వచ్చి అక్కడి నుంచి ఆటోలో బ్యాంక్‌కు చేరుకున్నా. తిరగడానికి రూ.400 ఖర్చయింది. చంద్రబాబు వల్లే మాకు ఈ అవస్థలు ఎదురయ్యాయి.

– సీదరి రామన్న, గుమ్మడి గండువా, హుకుంపేట మండలం

బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి 20 కుటుంబాల చేరిక

చింతపల్లిరూరల్: ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరుతున్నారు. తాజాగా శుక్రవారం తాజంగి పంచాయతీ ముంతమామిడికి చెందిన 20 కుటుంబాల వారు బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీకి చెందిన మాజీ వైస్ సర్పంచ్ బొబ్బిలి ఈశ్వరరావు, మేడా గాంధీ, బొబ్బిలి రాజేష్, డి.సురేష్, పిట్టల జగదీష్, పి.యశ్వంత్, డి.చిన్నతల్లి, దేముడు, బొబ్బిలి లక్ష్మణరావు, లోవరాజు, వీరబాబు తదితరుల కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి.

వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోతో ఎంతో మేలు

అంతకుముందు మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోతో గిరిజనులకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి అరకు పార్లమెంట్ అభ్యర్థి తనూజరాణి, పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని ముంతమామిడి, బూడిదపాడు, రేగుబయలు, ఉమ్మరసగోంది, గొడుగుమామిడి, కరకపల్లి, బెన్నవరం, బోయపాడు, వనజాజుల, కొరుకొండ, బాసింగి కొత్తురు, వంతమామిడి, రాజేంద్రపురం, బంగారు గుమ్మి, మర్రిచెట్టుపాకలు, చెరువీధి, తాళ్లకోట, సీమలబయలు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, వైస్ ఎంపీపీ శారద, వెంగళరావు,మండల అధ్యక్షుడు మోరి రవి, జేసీఎస్ కన్వీనర్ గణబాబు,సర్పంచ్ మహేశ్వరి,ఎంపీటీసీ రూతు, మాజీ ఎంపీటీసీ అంగదరావు,మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణ,నాయకులు పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బూడిదపాడులో మాట్లాడుతున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



బీజేపీ కార్యకర్తలను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

మాజీ మావోయిస్టు చెడ్డా భూషణం వైఎస్సార్‌సీపీలో చేరిక

ఆహ్వానించిన ఆ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

మధురవాడ (విశాఖ) : మావోయిస్టు పార్టీలో 32 ఏళ్లపాటు కీలకంగా పనిచేసిన సీనియర్ నాయకుడు, అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం ముళియాపుట్‌కు చెందిన చెడ్డా భూషణం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనకు శుక్రవారం వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం మధురవాడ ఐటీ సెజ్ జంక్షన్ వద్ద గల వైవీ సుబ్బారెడ్డి నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, వారికి ఎప్పటికీ గౌరవం తగ్గదని చెప్పారు. గత ఐదేళ్లలో సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదరికాన్ని తగ్గించడంతోపాటు పేదలకు విద్య, వైద్యం, ఇళ్లు వంటి వాటిని చేరువ చేశాయన్నారు. సమాజానికి మేలు చేస్తున్న కార్యక్రమాలు, సంక్షేమ పాలన, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గ పరిశీలకురాలు పీలా వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



భూషణంకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ సుబ్బారెడ్డి

పేదల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం

- పాడేరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి విశ్వేశ్వరరాజు
- ఊపందుకున్న ప్రచారం



ఎన్నికల ప్రచారం చేస్తున్న విశ్వేశ్వరరాజు

కొయ్యూరు: పేదల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ పనిచేస్తోందని ఆ పార్టీ పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు తెలిపారు. స్థానిక నేతలతో కలిసి శుక్రవారం ఆడాకుల,కొమ్మిక,బాలారం,రావణాపల్లి,కొత్తూరు పంచాయతీల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు చాలా ముఖ్యమైనవని, పేదలకు,పెత్తందార్లకు మధ్య జరుగుతున్న పోరుగా చూడాలని చెప్పారు. మహిళల సంక్షేమం కోసం పనిచేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అరకు ఎంపీగా తనూజరాణిని, పాడేరు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఆయన కోరారు. టీడీపీ ఇస్తున్న అమలు కాని హామీలను ఎవరూ నమ్మవద్దన్నారు. ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, పార్టీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు, చింతపల్లి ఏఎంసీ చైర్మన్ జె.రాజులమ్మ, బకులూరు సర్పంచ్ పొట్టిక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎటపాకలో వడగళ్ల వాన



ఎర్రబోరులో రహదారిపై విరిగిపడిన విద్యుత్ స్తంభం

ఎటపాక: మండలంలో శుక్రవారం వడగళ్ల వాన విద్యుత్ శాఖకు నష్టం కలిగించింది. ఎటపాక, రాజుపేట, ఎర్రబోరు, గుండాల కాలనీ, గోళ్లగట్ట ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో వాన కురిసింది. పెనుగాలులకు గుండాలకాలనీ, ఎర్రబోరు, రాజుపేట ప్రాంతాల్లో తాటిచెట్లు, భారీ వృక్షాలు, 14 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు.

జగన్‌తోనే గిరిసీమల అభివృద్ధి

- వైఎస్సార్‌సీపీ అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం, ఎంపీ అభ్యర్థి గుమ్మా తనూజ రాణి
- అరమ, గుంటగన్నెల, గుంటసీమ, రంగెలిసింగి, లైగండా, తూటంగి పంచాయతీల్లో విస్తృత ప్రచారం



గుంటసీమలో ప్రచారం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం, ఎంపీ అభ్యర్థి తనూజ రాణి

డుంబ్రిగుడ : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని వైఎస్సార్‌సీపీ అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం, ఎంపీ అభ్యర్థి గుమ్మా తనూజరాణి అన్నారు. శుక్రవారం డుంబ్రిగుడ మండలంలోని అరమ, గుంటగన్నెల, గుంటసీమ, రంగెలిసింగి, లైగండా, తూటంగి పంచాయతీల్లో గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పాలన రావాలంటే మళ్లీ జగన్‌నే సీఎంగా చేసుకోవాలన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి గిరిజన ప్రాంతంలో జరగని అభివద్ధి కేవలం జగన్ 58 నెలల పాలనలో జరిగిందన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. వనభంగి, అరడకోట, గలగండ, కిముడుపల్లి పంచాయతీలను అనుసంధానం చేసే నాలుగు తారు రోడ్ల నిర్మాణం జగన్ పాలనలోనే జరిగిందన్నారు. పేదలకు పథకాలు అందకుండా చంద్రబాబు, పవన్ కల్యాణ్ అడ్డుపడుతున్నారని విమర్శించారు. దీంట్లో భాగంగానే పింఛన్ల పంపిణీ విధుల నుంచి వలంటీర్లను తప్పించేలా ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదులు చేశారన్నారు. దీంతో ఏప్రిల్, మే మాసాల్లో అవ్వాతాతలు నానా ఇబ్బందులు పడ్డారన్నారు. అరకు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామాలకు వెళ్లిన నాయకులకు ప్రజలు హారతులిచ్చి స్వాగతం పలికారు. తమకు ఎన్నో పథకాలు అందిస్తున్న జగనన్నను కాదని వేరే పార్టీకి ఓటు వేయబోమని ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు, ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ చట్టారి జానకమ్మ, సర్పంచ్‌లు వంతాల లక్ష్మి, గుమ్మ నాగేశ్వరరావు, ఎంపీటీసీలు కూడ పాపారావు, శెట్టి ఆనంద్, తళపతి తుమ్మద్, మండల నాయకులు పరుశురాం, మొద్దు, సిద్దు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కిముడు హరి, జెసీఎస్ కన్వీనర్ గణపతి, మండల పరిధిలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ అన్ని విభాగాల నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చందనోత్సవంలో సామాన్యులకు పెద్దపీట

- దర్శన టికెట్లు పదివేల వరకు కుదింపు
- రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ

సింహాచలం: చందనోత్సవంలో సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామని రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ చెప్పారు. ఈ నెల 10న వరాహ లక్ష్మీ నృసింహస్వామి చందనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కలెక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ, నగర సంయుక్త సీపీ ఫకీరప్పతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం సింహగిరిపై ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సారి 29,500 మంది భక్తులు ఒకేసారి వేచి ఉండేలా ఏడు కిలోమీటర్ల మేర దర్శనాల క్యూలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ చందనోత్సవం రోజు తెల్లవారు జామున 3.30 నుంచి 4.30గంటల మధ్య మాత్రమే దేవస్థానం అనువంశిక ధర్మకర్త కుటుంబానికి, హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, దాతలకు మాత్రమే అంతరాలయ దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత మరెవరికీ అంతరాలయ దర్శనాలు ఉండవని తెలిపారు. గతేడాది మంచినీటి సరఫరా కేంద్రాలు 130 ఉంటే ఈ సారి 180కి పెంచినట్టు తెలిపారు. మొబైల్ టాయిలెట్లు 240, 200 వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.



మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున, చిత్రంలో దేవదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ

టికెట్ల కుదింపు

గతేడాది రూ. 300, రూ.1000, రూ.1500 టికెట్లు 49 వేలు జారీ చేయగా ఈ ఏడాది 35 వేలు మాత్రమే జారీ చేసినట్టు కలెక్టర్ తెలిపారు. 11 చోట్ల టికెట్ల స్కానర్లు పెడతామన్నారు. భక్తులకు ఎండ వేడి తగలకుండా క్యూ లైన్లపై షామియానాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఈసారి 40 పెద్ద బస్సులు, 40 మినీ బస్సులు,15వరకు ఇన్నోవా వెహికల్స్ మాత్రమే నడపడం జరుగుతుందన్నారు. జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్ప మాట్లాడుతూ 2590 మంది సివిల్ పోలీస్, నాలుగు ప్లాటూన్ ఏఆర్, స్పెషల్ రోప్‌పార్టీలతో చందనోత్సవం బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల అధికారులతో జాయింట్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. సింహాచలం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ కొండదిగువ ఆరుచోట్ల వాహనాల హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేశామని, అక్కడ మజ్జిగ, మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. సమావేశంలో జీవీఎంసీ సంయుక్త కమిషనర్ విశ్వనాన్, దేవస్థానం అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

చందనోత్సవ టికెట్ల విక్రయాలు ప్రారంభం

చందనోత్సవ టికెట్ల విక్రయాలను శుక్రవారం రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ ప్రారంభించారు. తొలి టికెట్‌ను కమిషనర్ కొనుగోలు చేశారు. ఈసారి టికెట్ల రూపకల్పన పకడ్బందీగా చేసినట్టు చెప్పారు. రూ. 300, రూ.1000 టికెట్లు సింహగిరిపై ఉన్న ప్రత్యేక కౌంటర్‌తో పాటు మహారాణిపేట, అక్కయ్యపాలెంలోని యూనియన్ బ్యాంకులతో పాటు సింహాచలం, సాలిగ్రామపురం(అక్కయ్యపాలెం బ్రాంచ్), బిర్లా జంక్షన్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ల్లో ఈనెల 7వ తేదీ వరకు టికెట్లు అందుబాటులో ఉంటాయని దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. ఒక దరఖాస్తుపై 4 టికెట్లు మాత్రమే జారీ చేయనున్నట్టు వెల్లడించారు.

జగనన్న పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

రంపచోడవరం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతోమంది పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని రంపచోడవరం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని సోమన్నపాలెం పంచాయతీ పరిధి ఉలిగోగుల, సోమన్నపాలెం, రేగులపాడు, దొరమామిడి, డి.భీమవరం, కోవెలపాలెం గ్రామాల్లో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య,వైద్య రంగాల్లో అనేక మార్పులు తీసుకొచ్చి రూ.వేల కోట్లు వెచ్చించి ప్రతీ గ్రామంలో మౌలిక వసతులు కల్పించారన్నారు. రైతులకు క్రమం తప్పకుండా సాగుకు రైతుభరోసా సహాయం చేస్తూనే మేలైన విత్తనాలు,ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచి పంపిణీ చేశారన్నారు. పోడు భూలపై గిరిజనులకు హక్కు పత్రాలు ఇచ్చిన ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేదన్నారు. మారుమూల ప్రాంతాలకు సైతం మెరుగైన రహదారి సౌకర్యాలను జగనన్న కల్పించారన్నారు. ఇంటింటికీ నిత్యావసరాలను సరఫరా చేస్తూ పేదలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అసెంబ్లీ అభ్యర్థిగా తనను, అరకు ఎంపీ అభ్యర్థి గుమ్మా తనూజారాణిని గెలిపించాలని ఆమె కోరారు.



రేగులపాడులో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక చర్యలు


చింతూరులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

చింతూరు: ఈనెల 13న జరగనున్న ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు చింతూరు సీఐ గజేంద్రకుమార్ చెప్పారు. మండల కేంద్రంలో శుక్రవారం పోలీసులు, సీఆర్‌పీఎఫ్ జవాన్లు సంయుక్తంగా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ గజేంద్రకుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా ఓటు వేయాలని సూచించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టినా, ఘర్షణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సీఆర్పీఎఫ్ బెటాలియన్-1 డీఎస్పీ హంసరాజ్, 42-బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ దివాకర్, చింతూరు ఎస్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సారా, అక్రమ మద్యం స్వాధీనం

పాడేరు : ఎన్నికల నేపథ్యంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శుక్రవారం పాడేరు పట్టణంలో పెట్రోల్ బంకు జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో 60 లీటర్ల సారాను పట్టుకున్నారు. సారా తరలిస్తున్న వ్యక్తితో పాటు బైక్ నడుపుతున్న వ్యక్తి, దీనికి సంబంధం ఉన్న మరో వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ ఎస్.శేఖర్‌బాబు తెలిపారు. తమకు అందిన ముందస్తు సమాచారం మేరకు జి.మాడుగుల మండలం మారుమూల మద్దిగరువు గ్రామంలో ఒడిశా మద్యం అమ్మకాలు చేపడుతున్న బోయ ప్రసాద్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతడి నుంచి 20 ఒడిశా మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. హుకుంపేట మండలం ఎగువ గరుడపల్లి


మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎస్ఈబీ అధికారులు

గ్రామంలో హుకుంపేట పోలీసులతో కలిసి దాడులు నిర్వహించి 40 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని 1000 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేశామన్నారు.ఈ కేసులో నిందితులను గుర్తించి త్వరలో అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఈ దాడుల్లో ఎస్ఈబీ ఎస్ఐలు శేఖరం, దస్తగిరి, సిబ్బంది భీమా, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్-బ్రహ్మపూర్ మధ్య సమ్మర్ స్పెషల్స్

తాటిచెట్లపాలెం: వేసవి రద్దీ దృష్ట్యా సికింద్రాబాద్-బ్రహ్మపూర్-సికింద్రాబాద్ మధ్య పలు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం కె.సందీప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమ్మర్ స్పెషల్ రైళ్ల వివరాలిలా..

- సికింద్రాబాద్-బ్రహ్మపూర్(07035) రైలు ఈ నెల 11, 14 తేదీల్లో రాత్రి 8.45 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.33 గంటలకు దువ్వాడ చేరుకుని, తిరిగి 9.38 గంటలకు బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 2.45 గంటలకు బ్రహ్మపూర్ చేరుకుంటుంది.
- తిరుగు ప్రయాణంలో బ్రహ్మపూర్-సికింద్రాబాద్(07036) రైలు ఈ నెల 12, 15 తేదీల్లో సాయంత్రం 4.45 గంటలకు బ్రహ్మపూర్‌లో బయలుదేరి అదేరోజు రాత్రి 9.55 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 10 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10.05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.
- సికింద్రాబాద్-బ్రహ్మపూర్(07027) స్పెషల్ రైలు ఈ నెల 10వ తేదీ రాత్రి 8.45 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.33 గంటలకు దువ్వాడ చేరుకుని, తిరిగి 9.38 గంటలకు బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 2.45 గంటలకు బ్రహ్మపూర్ చేరుకుంటుంది.
- తిరుగు ప్రయాణంలో బ్రహ్మపూర్-సికింద్రాబాద్(07028) రైలు ఈ నెల 11న సాయంత్రం 4.45 గంటలకు బ్రహ్మపూర్‌లో బయలుదేరి అదేరోజు రాత్రి 9.55 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 10 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు

డుంబ్రిగుడ(అరకులోయ టౌన్): అరకు నియోజకవర్గంలో అన్ని సర్వేల ఆధారంగా వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయంగా కనిపిస్తుండడంతో టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు దొన్నుదొర మద్దతుదారులు రోజు రోజుకి భారీగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని అరకు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గుమ్మా తనూజరాణి, అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం చెప్పారు. మండలంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా అరమ పంచాయతీకి చెందిన టీడీపీ నాయకుడు దొన్నుదొర ముఖ్య మద్దతుదారులు వంతాల గంగాధర్, పాంగి దేవదాస్, పాంగి శ్రీను, వంతాల రామన్న, వంతాల నాగేష్, తాంగుల జగన్నాథ్, పాంగి జయరాజ్, పాంగి అప్పలయ్యతో పాటుగా 60 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో శుక్రవారం చేరారు. వారికి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం వైఎస్సార్‌సీపీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా, పారదర్శకంగా అన్ని వర్గాలకు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు,


వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేతలు జులపాలయ్య, కొండబాబుకు పార్టీ కండువా వేస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మత్స్యకొండంనాయుడు

అందిస్తున్న సుపరిపాలనకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. జై జగన్..జై జై జగన్ అంటూ నినాదాలు చేశారు. పార్టీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు, ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ, సర్పంచ్‌లు వంతాల లక్ష్మీ, గుమ్మ నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు కూడ పాపారావు, శెట్టి ఆనంద్, తళపతి తుమ్మద్, నాయకులు పరుశురాం, మొద్దు, సిద్దు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కిముడు హరి, జెసీఎస్ కన్వీనర్ గణపతి తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులకు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానిస్తున్న అరకు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం

వైఎస్సార్‌సీపీలో 30 మంది టీడీపీ నాయకుల చేరిక

జి.మాడుగుల: మండలంలో కుంబిడిసింగి పంచాయతీ టీడీపీ మాజీ సర్పంచ్‌లు పల్లిబోయిన జులపాలయ్య, కొండబాబుతో పాటు 30 మంది వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండం నాయుడు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. నాయకులు చిన్నబాబు ఆచారి, మన్మథరావు,లక్ష్మినాయుడు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతో ముస్లింల బంధం విడదీయరానిది

- వారి ఆకాంక్షలు నెరవేరుస్తాం
- ఆత్మీయ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి


మాట్లాడుతున్న ఎంపీ వైవీ సుబ్బారెడ్డి


ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ముస్లింలు

ఎంవీపీకాలనీ: వైఎస్సార్‌సీపీతో ముస్లింలది విడదీయరాని బంధమని రాజ్యసభ సభ్యుడు, పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. వెంకోజిపాలెం సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రాత్రి ముస్లింల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత దివంగత వైఎస్సార్‌కు దక్కుతుందన్నారు. ఆయన అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల సంక్షేమానికివిశేష కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ముస్లింల రాజకీయ ప్రాధాన్యం పెంచేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే గత ఎన్నికల కంటే ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ముస్లింలకు ఎక్కువ అసెంబ్లీ సీట్లు కేటాయించినట్లు చెప్పారు. 2019లో 5 కేటాయిస్తే, 2024లో ఆ సంఖ్యను 7కు పెంచారన్నారు. ముస్లింలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ మేలును గుర్తుంచుకుని ఎన్నికల్లో ముస్లింలంతా వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. మానవీయత, నిజాయితీ, నిస్వార్థానికి ప్రతీకగా నిలిచే ముస్లింలు రాష్ట్రానికి, ప్రజలకు మంచి చేస్తున్న జగన్ ప్రభుత్వానికి అండగా నిలిచి, ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అఖండ విజయాన్నందించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫరూఖీ, వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, బోణి శివరామకృష్ణ, 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, ఎ.షరీఫ్, అటవీ కార్పొరేషన్ డైరెక్టర్ గుజ్జు వెంకటరెడ్డి, పలువురు ముస్లిం నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అదనంగా పెంచిన ఫీజు అమలుకు చరమ'గీతం'

కొమ్మాది : రుషికొండలో ఉన్న గీతం డీమ్డ్ వర్సిటీలో బీటెక్, డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు 40% అదనంగా ఫీజు చెల్లించాలని యాజమాన్యం తెలపడంతో గురువారం విద్యార్థులు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఇక్కడ బీటెక్, డిగ్రీలలో నిర్వహించే సెమ్‌లలో 40 శాతం మార్కులు వస్తే ఉత్తీర్ణత సాధించినట్లు నిర్ధారిస్తారు. అయితే ఉత్తీర్ణత సాధించిన వారికి ఫైనల్‌గా మరో 40 శాతం అదనంగా ఫీజు కట్టాలని, కొత్తగా ఓ వెబ్‌సైట్ తీసుకుని వచ్చామని, దాని నిమిత్తం ఈ అధిక మొత్తాన్ని చెల్లించాలని యాజమాన్యం తెలిపినట్లు విద్యార్థులు తెలిపారు. ఇది ఎన్నికల ఫండ్స్ కోసం ఇలా చేస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. దీనిపై శుక్రవారం 'సాక్షి'లో గీతం విద్యార్థుల ఆందోళన అనే శీర్షికతో వార్త ప్రచురణ కావడం, విషయం బయటకు తెలియడంతో చేసేదేమి లేక 40 శాతం అదనపు ఫీజు చెల్లించాలనే విషయాన్ని ఉపసంహరించుకున్నట్లు విద్యార్థులు తెలిపారు.

సాక్షి ఎఫెక్ట్..

కాగా, వాస్తవానికి ఒక సెమ్ ఫీజు రూ.6 వేలు ఉండగా, రూ.10 వేలు చెల్లించాలని గురువారం గీతం యాజమాన్యం విద్యార్థులపై ఒత్తిడి తెచ్చింది. అయితే విద్యార్థులు ఆందోళనతో ప్రస్తుతానికి 40 శాతం సెమ్ ఫీజు ఆలోచన విరమించుకున్నప్పటికీ ఎన్నికల తరువాత తిరిగి పెంచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

బాలల పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖ విద్య: జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ స్త్రీ శిశు సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ గొండు సీతారాం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 5 నుంచి 18 ఏళ్ల లోపు వయసు గల బాలలు ఈ పురస్కారాలకు అర్హులని పేర్కొన్నారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్య సాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం తదితర అంశాల్లో ప్రతిభావంతులకు ఇదో అరుదైన అవకాశమని తెలియజేశారు. 2025 జనవరిలో రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోవచ్చన్నారు. అర్హత, ఆసక్తి గల బాలలు జూలై 31 లోపు http:/awards.gov. in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

- భీమవరం రొయ్యల ఫ్యాక్టరీలో ఘటన
- మృతుడు ముంచంగిపుట్టు మండలం పూలబంద గ్రామ వాసి..
- గుట్టుచప్పుడు కాకుండా మృతదేహం అప్పగించేందుకు యత్నించిన ఫ్యాక్టరీ యాజమాన్య ప్రతినిధులు
- మృతిపై నిలదీసిన పూలబంద గ్రామ గిరిజనులు
- కుటుంబానికి న్యాయం చేస్తామన్న హామీతో ఆందోళన విరమణ


భీమవరం రొయ్యల ఫ్యాక్టరీలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వెంకటరావు

ముంచంగిపుట్టు: మండలంలోని కుమడ పంచాయతీ పూలబంద గ్రామానికి చెందిన కొర్రా వెంకటరావు(21) అనే గిరిజన యువకుడు తూర్పుగోదావరి జిల్లా భీమవరంలో రొయ్యల ఫ్యాక్టరీలో పనిచేస్తూ ఈ నెల 2 న విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు. దీంతో ఫ్యాక్టరీ యాజమాన్య ప్రతినిధులు మృతదేహాన్ని అంబులెన్స్‌లో గురువారం రాత్రి పూలబంద గ్రామానికి తీసుకువచ్చారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి, వెళ్లిపోయేందుకు ప్రయత్నించారు. జరిగిన ఘోరంపై పూలబంద గ్రామస్తులు,మృతుని తల్లిదండ్రులు కామేశ్వరరావు,జులాయిలు వారిని నిలదీశారు.తమకు న్యాయం చేయాలని, లేని పక్షంలో మృతదేహాన్ని అంబులెన్స్ నుంచి దింపవద్దని అడ్డుకున్నారు. పరిస్థితి చేయి దాటుతోందని భావించిన ఫ్యాక్టరీ యాజమాన్య ప్రతినిధులు ఆర్థికంగా కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు కొంత సాయం చేయడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. మృతుడు వెంకటరావు చింతపల్లి ప్రభుత్వ కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. చదువుకుంటూ, కూలి పనులు చేస్తూ కుటుంబానికి అండగా ఉండే కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ఈ విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సీపీఎం మండల నేత ఎంఎం శ్రీను తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

డాగ్ స్క్వాడ్‌తో పోలీసుల తనిఖీలు


తనిఖీలు చేస్తున్న పోలీసులు

గూడెంకొత్తవీధి: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని దేవరవాపల్లి, పెదవలస ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీ చేస్తున్నట్లు సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ అప్పలసూరి తెలిపారు. వారి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో డాగ్ స్క్వాడ్‌తో కల్వర్టులు, వంతెనల వద్ద తనిఖీలు చేశారు. వారు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గిరిజనులు స్వచ్ఛందంగా వచ్చి ఓటు వేయాలని కోరారు.

మెడికల్ విద్యార్థి దుర్మరణం

- మరో ఇద్దరి పరిస్థితి విషమం
- ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో ఘటన


ప్రమాదంలో గాయపడిన సత్యకుమార్, ప్రమోద్


ఘటన స్థలంలో మృతి చెందిన షేక్‌జానీ

మల్కాపురం: వైద్యులుగా స్థిరపడాలని ఎన్నో కలలగన్నారు. చదువు కోసం జిల్లాలు దాటి విశాఖ వచ్చారు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. వివరాలు ఇలా.. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల ప్రాంతానికి చెందిన షేక్‌జానీ, అనంతపురం ప్రాంతానికి చెందిన సత్యకుమార్, శ్రీకాకుళానికి చెందిన ప్రమోద్‌లు కొమ్మాదిలోని గాయత్రి మెడికల్ కళాశాలలో మెడిసన్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. ఈ ముగ్గురు ఒకే ద్విచక్రవాహనంపై యారాడ, గంగవరం బీచ్‌కు శుక్రవారం తెల్లవారుజామున బయలుదేరారు. మల్కాపురం పోలీసు స్టేషన్ రోడ్డు నుంచి సింధియా వైపు వెళుతుండగా షిప్‌యార్డ్ కమర్షియల్ కాంప్లెక్స్ సమీపంలో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టారు. ఈ సంఘటనలో షేక్ జానీ అక్కడికక్కడే దుర్మరణం చెందగా.. సత్యకుమార్, ప్రమోద్‌కు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రాంతంలో డివైడర్ పనులు జరుగుతున్నాయి. తవ్విన వ్యర్థాలను తరలించేందుకు అక్కడ ట్రాక్టర్ నిలిపారు. ఇది గుర్తించని యువకులు ట్రాక్టర్‌ను ఢీకొట్టారు. తీవ్రంగా గాయపడిన వారిని కేజీహెచ్‌లో చేర్పించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉంది. షేక్‌జానీ మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు. జరిగిన సంఘటనపై విచారణ జరుపుతున్నామని మల్కాపురం ఇన్‌చార్జ్ సీఐ దాశరథి చెప్పారు.

ఫార్మాసిటీలో ఐదుగురు కార్మికులకు అస్వస్థత

పరవాడ : స్థానిక ఫార్మాసిటీలోని అజినోమోటో పరిశ్రమలో గురువారం విషవాయువుల లీకైన ఘటనలో ఐదుగురు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. పరిశ్రమ యాజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా బాధిత కార్మికులను నగరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తోంది. శుక్రవారం ఉదయం పరవాడ పోలీసులకు సమాచారం అందడంతో ఆస్పత్రికి వెళ్లి అస్వస్థతకు గురైన కార్మికుల వివరాలను సేకరించారు. ఈ విషయాన్ని పరవాడ సీఐ ఎస్.బాలసూర్యారావు వద్ద ప్రస్తావించగా.. పరిశ్రమలో విషవాయువులు ఏ విధంగా బయటకు వచ్చాయన్న విషయంపై వివరాలు సేకరిస్తున్నామని, అస్వస్థతకు గురైన కార్మికులు సుధాకర్, సతీష్, వర్మ, రాము నాయుడు, ఎస్.సాయిల పరిస్థితి మెరుగ్గా ఉందని చెప్పారు. బాధిత కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

51 శాతం ఓట్లు సాధించిన మహా నాయకుడు సీఎం జగన్

- ఒంటి చేత్తో 151 సీట్లు గెలిచిననాయకుడిని బెదిరించే ధైర్యం పవన్‌కు లేదు..
- జగన్‌తో పెట్టుకుంటే ప్రజలే పవన్‌ను తొక్కి నారతీస్తారు..
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి


మాట్లాడుతున్న వరుదు కల్యాణి

బీచ్ రోడ్డు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1972 తర్వాత 51 శాతం ఓట్లు సాధించి 151 ఎమ్మెల్యేలు, 22 ఎంపీ స్థానాలను గెలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హిస్టరీ క్రియేటర్ అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అన్నారు. సిరిపురంలోని ఆమె తన కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రిని క్రిమినల్, రౌడీ అని అంటున్న పవన్.. గతంలో గన్ పట్టుకుని రోడ్లపైన తిరిగింది ఎవరని ప్రశ్నించారు. జగన్‌తో పెట్టుకుంటే ప్రజలే పవన్‌ను తొక్కి నారతీస్తారని హెచ్చరించారు. టీడీపీ, జనసేన నాయకులు ఏమీ చెప్పిన ప్రజలు నమ్మడం లేదని చెప్పి, సీఎంపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. 2014లో అధికారం చేపట్టిన కూటమి అప్పట్లో ఏమీ చేసిందో చెప్పి ఓట్లు అడగకుండా.. పవన్ కల్యాణ్ విశాఖలో మాట్లాడిన మాటలకు ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. సోనియా గాంధీ, చంద్రబాబులకే బయపడలేదు.. అలాంటిది పవన్ కల్యాణ్‌ని చూసి బయపడతారా? అని ఎద్దేవ చేశారు. పవన్ కల్యాణ్ పార్టీ పెట్టిన తరువాత ఈ పదేళ్లలో కాలంలో సీఎం జగన్ ఆయన పేరు కూడా కనీసం ఎత్తలేదంటే పవన్ స్థాయి ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. రాజకీయ జీవితంలో తనకు అంటూ ఒక పేజీ కూడా లేని వ్యక్తి ఉన్నారంటే అది పవన్ కల్యాణే అని ఎద్దేవ చేశారు. జగనన్న అందర్నీ కూర్చోబెట్టి ఆడిస్తున్నాడని అంటున్న పవన్‌ను చేతిలో కీలుబొమ్మగా చేసుకుని ఆడుతున్నది చంద్రబాబు అని రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. విశాఖలో ఆస్తులు లాగేసుకుంటున్న దండుపాళ్యం బ్యాచ్ టీడీపీ నాయకులేనని, దానికి నాయకుడు చంద్రబాబు అని ఆమె ఆరోపించారు. విశాఖ ప్రచారంలో పవన్ పక్కన ఉన్న గీతం చైర్మన్ భరత్ 40 ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేశారని విమర్శించారు. అటువంటి ఆయన్ను జగదాంబ జంక్షన్‌లో నిల్చొబెట్టి మోకాళ్లు ఎప్పుడు విరగ్గొడతారని ఆమె ప్రశ్నించారు. గతంలో గంటా శ్రీనివాసరావు భూకబ్జాలు చేశాడని స్వయంగా పవన్ చెప్పారని, మరి ఆయనకు ఎప్పుడు మోకాళ్లు విరగ్గొట్టి జగదాంబ సెంటర్‌లో కూర్చోబెడతారన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి తిరిగి ప్రభుత్వానికి అమ్మేసిన అనితను ఎప్పుడు కూర్చోబెడుతున్నారో చెప్పాలని నిలదీశారు. రూ.5,700 కోట్లు బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టిన సుజనా చౌదరికి జనసేన సీటును అమ్ముకున్నారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే కడప రౌడీలు, గూండాలు వచ్చేస్తారు అంటున్న పవన్.. ఈడీ కేసుల్లో ఉన్న, భూకబ్జాలు చేసిన వ్యక్తిని కడప నుంచి తీసుకొని వచ్చి అభ్యర్థిగా నిలబెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. చేగువీరా స్ఫూర్తి ఉంటే బీజేపీతో పొత్తు పెట్టుకుంటారా.. అలాగే గద్దర్ స్ఫూర్తి అని చెప్పుకుంటున్న మీరు.. ఆయన గుండెల్లో బుల్లెట్లు దింపిన చంద్రబాబుతో జోడీ కట్టిన మిమ్మల్ని ఏమి అనాలి అంటూ పవన్‌ను ఆమె ప్రశ్నించారు. విశాఖ వచ్చిన పవన్ స్టీల్ ప్లాంట్ గురించి గానీ, రైల్వే జోన్ కోసం గానీ మాట్లాడకపోవటం సిగ్గుచేటు అన్నారు. త్వరలో జరిగే మోదీ సభలో స్టీల్‌ప్లాంట్ కోసం, రైల్వే జోన్, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి మాట్లాడించే దమ్ము ఉందా? అని ఆమె సవాల్ విసిరారు. కేంద్రంలో ఎన్‌డీఏ అధికారంలోకి వస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేయమని మోదీతో చెప్పించే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. మరో పది రోజుల్లో జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కాబోతున్నారని, దాన్ని చూడ్డానికి ప్రతి పక్షాలు సిద్ధంగా ఉండాలన్నారు.

ఇది కదా అభివృద్ధి


మావోయిస్టుల ప్రభావిత ప్రాంతమైన ముంచంగిపుట్టు మండలం బూసిపుట్టు ప్రాంతానికి నిర్మించిన తారు రోడ్డు


మావోయిస్టుల ప్రభావిత ప్రాంతమైన రంగబయలకు తారురోడ్డు నిర్మాణం

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో రూ.82 కోట్లతో రోడ్లు, కల్వర్టులు

రూ.3 వేల కోట్లతో సంక్షేమం, అభివృద్ధి

వందల సంఖ్యలో గ్రామాలకు మేలు చేసిన జగనన్న సర్కారు

అందుబాటులోకి వచ్చిన ఆధునిక వైద్యసేవలు

కొండకోనల్లో ప్రగతి పరుగులు

గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన అరకు నియోజకవర్గం నేడు ప్రగతిపథంలో దూసుకుపోతోంది. గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయగా ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సుమారు రూ.1500 కోట్ల నిధులు వెచ్చించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది. మంచి సంకల్పంతో గ్రామస్వరాజ్య పాలనకు నాంది పలికిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామసచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమం, సేవలను చేరువచేశారు. వైద్యం, రవాణా పరమైన సమస్యలను పరిష్కరించారు.

అరకులోయ నియోజకవర్గం

మండలాలు :	6
పంచాయతీలు :	135
గ్రామాలు :	2,600
సచివాలయాలు :	125

52 వేల మందికి 80 వేల ఎకరాలు..

పోడు భూములపై హక్కు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. అటవీశాఖ అధికారులు కేసులు నమోదు చేయడంతో వారు సమస్యలు ఎదుర్కొనేవారు. ఈ సమస్యపై దృష్టి సారించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నియోజకవర్గంలో 52వేల మంది గిరిజనులకు 80 వేల ఎకరాలకు ఆర్వోఎఫ్‌ఆర్ పట్టాలు అందజేసింది. రైతు భరోసా వర్తింపజేయడంతో గిరి రైతులు సాగు పరంగా ఆర్థిక ఇబ్బందులను అధిగమించారు.


లోతేరులో సచివాలయం

గడప గడపకు నిధులతో..

గిరిజన ప్రాంతంలోని ఒక్కో సచివాలయానికి ప్రభుత్వం రూ.40 లక్షలు వెచ్చించింది. ఈ నిధులతో హుకుంపేట, అనంతగిరి, ముంచంగిపుట్టు మండలాల పరిధిలోని 30 గ్రామ సచివాలయాల పరిధిలో సీసీరోడ్లు, తాగునీటి సాకర్యం, డ్రైనేజీ పనులు చేపట్టారు.

సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

పథకం	లబ్ధిదారులు	లబ్ధి
పింఛను కానుక	39,750	576 కోట్లు
అమ్మ ఒడి	38,692	133.56 కోట్లు
చేయూత	12,287	23.41కోట్లు
రైతు భరోసా	124,894	16.86 కోట్లు
సున్నా వడ్డీ	10,256	5.12 కోట్లు
విద్యాదీవెన	12,050	16.50 కోట్లు
కాపు నేస్తం	210	31.50 లక్షలు
వసతిదీవెన	6300	6.50 కోట్లు
ఈ బీసీనేస్తం	30	4.50 లక్షలు
బీమా	1020	1. 2 కోట్లు
వాహనమిత్ర	2366	2.36 కోట్లు
తోడు	915	9.15 కోట్లు
సున్నా వడ్డీ పంట రుణాలు	1950	3.90 కోట్లు
ఇతర పథకాలు		
జగనన్న చేదోడు	1,103	1.10కోట్లు
ఆరోగ్యశ్రీ	5100	12 కోట్లు
ఆసరా	16,100	18.50 కోట్లు
కళ్యాణమస్తు	26	26 లక్షలు
కోవిడ్ సాయం (తెల్ల రేషన్ కార్డు)	94,414	9.44 కోట్లు
ఆరోగ్య ఆసరా	3250	22 కోట్లు
మత్స్యకార భరోసా	12	1.2 లక్షలు
జగనన్నతోడు రుణాలు	3800	80 లక్షలు
నాన్ డీబీటీ పథకాల లబ్ధి		
జగనన్న గోరుముద్ద	21,200	2.10 కోట్లు
సంపూర్ణ పోషణ	5200	3కోట్లు
ట్యాబ్‌లు	3800	5.70 కోట్లు
ఇళ్లస్థలాలు	8900	12.20 కోట్లు
విద్యాకానుక	34వేలు	24 కోట్లు

అనంతగిరి (అరకులోయ): గిరిజన గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో గణనీయమైన ప్రగతి సాధించడంతో గిరిజనులు మురిసిపోతున్నారు. విస్తీర్ణప రంగా అరకు నియోజకవర్గం పెద్దది కావడంతో మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చేందుకు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. సుమారు 50 నుంచి 150 కిలోమీటర్లు ప్రయాణం చేస్తేనే గానీ మండల కేంద్రానికి చేరుకోలేని పరిస్థితి. గెడ్డలు, వాగులు దాటుకుంటూ కాలినడ కన సుదూర ప్రాంతం నడుచుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. వీటిపై గత ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేయగా ప్రస్తుత ప్రభుత్వం పరిష్కారంపై దృష్టి సారించింది. అంచెలంచెలుగా బ్రిడ్జిలు, కల్వర్టులు నిర్మించి సౌకర్యాలు కల్పించింది.

అభివృద్ధి ఇలా..

అనంతగిరి, అరకువేలి, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో రూ.215.38 కోట్లతో గిరిజన సంక్షేమశాఖ గ్రావెల్, బీటీ, తారురోడ్లు, వంతెన తదితర సుమారు 449 పనులు చేపట్టింది.

- రోడ్లు, వంతెనలు తదితర 121 నిర్మాణ పనులకు పంచాయతీ రాజ్ ప్రాజెక్ట్‌ల నిధులు రూ.376.66 కోట్లు వెచ్చించింది.
- పంచాయతీరాజ్ నిధులతో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు, సీసీరోడ్లకు సంబంధించి 761 పనులకు రూ.210.90 కోట్లు కేటాయించింది. ఆరు మండలాల్లో 105 సచివాలయాలు ఉండగా వీటిలో 28 చోట్ల భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. రైతు భరోసా కేంద్రాలు 97కుగాను 28, వెల్‌నెస్ సెంటర్లు 47కుగాను మూడు చోట్ల భవనాలను నిర్మించింది.
- మారుమూల గ్రామాల్లో తాగునీరు అందించేందుకు జల జీవన్ మిషన్ పథకంలో 3,752 పనులకు రూ.318.10 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. నియోజకవర్గంలో రూ.1121.04 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.
- నియోజకవర్గంలో నాడు- నేడు మొదటి, రెండో విడత సుమారు రూ.130 కోట్లను కేటాయించింది. దీంతో 500కు పైగా పాఠశాలల భవనాల రూపురేఖలు మారిపోయాయి. కార్పొరేట్ పాఠశాలలను తలపిస్తున్నాయి.

నదులు, గెడ్డలపై బ్రిడ్జిల నిర్మాణం..

మారుమూల గ్రామాలకు వెళ్లే రహదారుల్లో నదులు, గెడ్డలపై కీలకమైన బ్రిడ్జిల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

అనంతగిరి మండలంలో..

- చిలకలగెడ్డ సమీపంలోని జీలుగులపాడు గోస్తనీ నదిపై రూ.2.2కోట్లతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ దశలో ఉంది. పూర్తయితే సుమారు 50 గ్రామాలకు సౌకర్యవంతంగా ఉంటుంది.
- కాశీపట్నం సమీపంలోని సారవానిపాలెం వద్ద గోస్తనీ నదిపై రూ.2 కోట్లతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యాయి. సుమారు 20 గ్రామాల ప్రజలకు అవస్థలు తప్పాయి.


సారవానిపాలెం వద్ద గోస్తనీ నదిపై నిర్మించిన వంతెన


అరకులోయలో నిర్మించిన అగ్రి ల్యాబ్

డుంబ్రిగుడ మండలంలో..

- మారుమూల గసభ పంచాయతీ లోగిలి గెడ్డపై వంతెన లేక సుమారు 20 గ్రామాల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఏళ్లనాటి సమస్యకు రాష్ట్ర ప్రభుత్వం చెక్ పెట్టింది. గిరిజనసంక్షేమ శాఖ నిధులు రూ.1.80 కోట్లతో వంతెన పూర్తి చేయడంతో ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పాయి.

హుకుంపేట మండలంలో..

- తీగలవలస పంచాయతీ అమూరు గెడ్డపై గిరిజన సంక్షేమశాఖ నిధులు రూ.40 లక్షలతో చేపట్టిన వంతెన నిర్మాణం పూర్తయింది. సుమారు 8 గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో..

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కనీసం మౌలిక వసతులు లేక గిరిజనులు ఇబ్బందులు పడేవారు. పాడేరు కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటుతో ఇటువంటి గ్రామాలపై అధికార యంత్రాంగం ప్రత్యేకదృష్టి సారించింది. పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన గిన్నెలకోట, జామిగుడ, ఇంజిరి, రంగబయల్,బూంగపుట్టు, బూసిపుట్టు, కుడమ పంచాయతీల్లోని గ్రామాలు నేడు ప్రగతి పథంలో నడుస్తున్నాయి.

- ఆయా ప్రాంతాల్లో రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.82 కోట్లు వెచ్చించింది.
- వనగుమ్మ నుంచి రంగబయల మీదుగా జోడిగుమ్మ వరకు రూ.16.90 కోట్ల పీఆర్ ప్రాజెక్టు నిధులతో రోడ్డు, కల్వర్టు నిర్మాణం చేపట్టింది. దీంతో 26 గ్రామాలకు మేలు చేకూరింది.
- రూడకోట నుంచి బూసిపుట్టు పంచాయతీ కేంద్రం మీదుగా ఒడిశా సరిహద్దు వరకు కూడా రూ.15.40 కోట్ల పీఆర్ ప్రాజెక్ట్స్ నిధులతో 26 కిలోమీటర్ల రోడ్డు, కల్వర్టు నిర్మించడంతో 50 గ్రామాల ప్రజలకు అవస్థలు తప్పాయి.
- లుబ్బూరు జంక్షన్ నుంచి బూంగపుట్టు పంచాయతీ కేంద్రం వరకు పీఆర్ ప్రాజెక్ట్స్ నిధులు సుమారు రూ.13.84 కోట్లతో రోడ్డును ప్రభుత్వం నిర్మించింది. బిరిగూడ వద్ద వంతెన నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరు చేసింది. దీనివల్ల ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లోని 45 గ్రామాల ప్రజల సమస్య శాశ్వతంగా పరిష్కారమైంది.
- గుల్లెలు నుంచి ఇంజరి మీదుగా కొండ్రుం వరకు పీఆర్ ప్రాజెక్ట్స్ నిధులు సుమారు రూ.16.80 కోట్లతో 18 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం ప్రభుత్వం చేపట్టింది. దీంతో గుల్లెలు, బొంగరం, గిన్నెలకోట, ఇంజరి నాలుగు పంచాయతీల్లో సుమారు 60 గ్రామాలకు రవాణా సమస్య పరిష్కారమైంది.
- జి.మాడుగుల మండలం బోయితిలి నుంచి జక్కం మీదుగా కొండ్రుం వరకు పీఆర్ ప్రాజెక్ట్స్ నిధులు రూ.14 కోట్లతో రోడ్డు నిర్మాణం జరుగుతోంది. ఇప్పటివరకు జక్కం వరకు బీటీ రోడ్డు పూర్తయింది. మిగతా పనులు చురుగ్గా జరుగుతున్నాయి. దీనివల్ల సుమారు 30 గ్రామాలకు మేలు జరగనుంది.
- గిన్నెల, జామిగుడ గెడ్డలపై రెండు వంతెనలకు గాను ట్రైబల్ వెల్ఫేర్ నిధులు సుమారు రూ.4 కోట్లతో రోడ్డు నిర్మిస్తున్నారు. దీనివల్ల 40 గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పర్యాటకంగా..


రూ.40 లక్షలతో అభివృద్ధి చేసిన చాపరాయి జలపాతం

గతం ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది. ప్రస్తుత ప్రభుత్వం పర్యాటకుల సౌకర్యార్థం సందర్శిత ప్రాంతాలను అభివృద్ధి చేసింది. పర్యాటకులు కొత్త అనుభూతి పొందేలా తీర్చిదిద్దింది.

- అనంతగిరి మండలంలోని మర్రిగుడ వద్ద అటవీశాఖ పెద్ద ప్రాజెక్టు శ్రీకారం చుట్టింది. సింహాద్రి ఎన్టీపీసీ సహకారంతో సుమారు 5.5కోట్లతో సీతకోక చిలుకప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. వీఎస్ఎస్(వనసంరక్షణ సమితి) పరిధి కావడంతో మర్రిగుడ గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాలకు ఉపాధిపరంగా మేలు జరుగుతోంది. ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. బొర్రాగుహల వద్ద పర్యాటకశాఖ ఆధ్వర్యంలోని రూ.75 లక్షలతో గోస్తనీ నదిపై జిప్ లైన్ ఏర్పాటు చేయడంతో సుమారు 20 మంది గిరిజనులకు ఉపాధి అందుబాటులోకి వచ్చింది.
- అనంతగిరి మండలం చిలకలగెడ్డ వద్ద ఎకో పార్కుతో పాటు సుమారు రూ.70 లక్షలతో అరకు అంజోడ పార్కును అభివృద్ధి చేశారు. ఐటీడీఏ ఆధ్వర్యంలోని సుమారు రూ.40 లక్షలతో చాపరాయి జలపాతాన్ని పర్యాటకులను ఆకట్టుకునేలా అత్యాధునికంగా తీర్చిదిద్దారు.

పీహెచ్‌సీలకు మహర్దశ



నియోజకవర్గంలో నాడు- నేడు పథకంలో పీహెచ్‌సీలను ప్రభుత్వం ఆధునికీకరించింది. అనంతగిరి, లంగుపర్తి, భీమవరం పీహెచ్‌సీల భవనాలకు 1.10 కోట్లతో మరమ్మతులు చేపట్టింది. సుమారు రూ.1.28 కోట్లతో సుంకరమెట్ట, మాడగడ, గన్నెల, రూ.1.26 కోట్లతో కిల్లోగుడ, డుంబ్రిగుడ పీహెచ్‌సీల భవనాలకు మరమ్మతులు చేపట్టింది.

గర్భిణుల కోసం..

గర్భిణుల సౌకర్యార్థం ఆరు మండలాల్లో బర్త్ వెయిటింగ్‌హాళ్లు ఏర్పాటు చేసింది. అన్ని సౌకర్యాలు కల్పించి, ప్రసవ సమయానికి ముందే గర్భిణులను ఆస్పత్రికి చేర్చి, సుఖ ప్రసవానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

టీడీపీ హయాంలో గిరిజనాభివృద్ధి శూన్యం

గత టీడీపీ ప్రభుత్వం గిరిజనాభివృద్ధిని పూర్తిగా విస్మరించింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకే గిరిజనులు పట్టం కట్టడంతో ఎమ్మెల్యేగా కిడారి సర్వేశ్వరరావు ఎన్నికయ్యారు. కొంతకాలం తరువాత ఆయన అధికార టీడీపీలో చేరారు. ప్రజా సమస్యలపై ఆయన దృష్టి సారించిన సందర్భాలు లేవు. ప్రధాన సమస్యలను పూర్తిగా విస్మరించారు. అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ గోస్తనీ నదిపై హుద్‌హుద్ తుపానుకు కొట్టుకుపోయిన కాజ్‌వే స్థానంలో బ్రిడ్జి నిర్మాణానికి టీడీపీ పాలకులు హామీ ఇచ్చినా నెరవేర్చలేకపోయారు. చిలకలగెడ్డ పంచాయతీ జీలుగులపాడు గోస్తనీ నదిపై వంతెన నిర్మాణానికి హామీ ఇచ్చిన చేపట్టలేదు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు దత్తత తీసుకున్న పెదలబుడు పంచాయతీలోని గ్రామాలను అభివృద్ధి చేయలేదు. ఈ పంచాయతీ పరిధిలోని 28 గ్రామాల్లో తూతూమంత్రంగా పనులు చేపట్టి మమ అనిపించారు. చంద్రబాబు దత్తత తీసుకోవడంతోఆ పంచాయతీ గిరిజనులు ఎంతో ఆశపడ్డారు. అయితే ఆయన అభివృద్ధిని విస్మరించి వారికి నిరాశ మిగిల్చారు.

కనీవినీ ఎరుగని ప్రగతి



స్వాతంత్య్రం వచ్చి సుమారు 70 ఏళ్లు గడుస్తున్నా ఎన్నడూలేని అభివృద్ధిని ఈ నాలుగున్నరేళ్లలో నియోజకవర్గ ప్రజలు చూశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉంది. ఎన్నికల ముందు గ్రామాల్లో తిరిగినప్పుడు అనేక హామీలను ఇచ్చాం. వాటన్నింటిని సీఎం సహకారంతో నెరవేర్చగలిగాం. అభివృద్ధికి సుమారు రూ.1500 కోట్లు, వివిధ పథకాల రూపేణా లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.1500 కోట్లు జమ చేసింది.

– చెట్టి పాల్గుణ, అరకు ఎమ్మెల్యే

మారుమూల గ్రామాల అభివృద్ధిపై దృష్టి



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో దాదాపుగా గ్రామాలన్నీ అభివృద్ధి చెందాయి. హుకుంపేట జెడ్పీటీసీగా పనిచేసినందున ప్రజా సమస్యలపై అవగాహన ఉంది. గిరిజన గ్రామాలకు వెళ్లినప్పుడు గుర్తించిన మేజర్ సమస్యలను ఎమ్మె ల్యే చెట్టి పాల్గుణ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేశా. మిగతా చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి మండల, జిల్లా పరిషత్ నిధులు వెచ్చించి పరిష్కరించ గలిగాను. మారుమూల గ్రామాల్లో సైతం పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది.

– రేగం మత్స్యలింగం, వైఎస్సార్‌సీపీ అరకు అసెంబ్లీ అభ్యర్థి

ఈవీఎంలో అభ్యర్థుల కూర్పు ఇలా..

మీకు తెలుసా

యలమంచిలి రూరల్ : ఈవీఎంలో తాను ఎక్కడున్నదీ ఓటరుకు తెలపడానికి అనువైన నంబరు, చోటు కోసం అభ్యర్థులు అపసోపాలు పడుతుంటారు. అధికారులు మాత్రం బ్యాలెట్ కూర్పులో ఏ మాత్రం పొరపాటు లేకుండా ఎన్నికల కమిషన్ సూచించిన నియమావళి, మార్గదర్శకాలను అనుసరించి ఒకటికి రెండు సార్లు చూసి వివరాలు ప్రకటిస్తారు.

అదెలాగంటే..



- తొలుత గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీల అభ్యర్థులను ఎంచుకుంటారు. నామినేషన్ పత్రాల్లో తమ పేరు, ఇంటి పేరు నమోదు చేయడంలో ఒక్కొక్కరిది ఒక్కో పద్ధతి.
- అందుకే నామినేషన్లతో పాటు బ్యాలెట్‌లో అభ్యర్థి పేరు ఎలా ఉండాలని కోరుకుంటారో.. ప్రత్యేకంగా రాసి ఇవ్వాలని సూచిస్తారు. ఇదే బ్యాలెట్‌లో సదరు అభ్యర్థికి చోటు కేటాయించేందుకు అధికారులకు తోడ్పతుంది.
- అభ్యర్థుల ప్రాధాన్యతాక్రమాన్ని నిర్ధారించేందుకు మొదట జాతీయ పార్టీలకు సంబంధించి అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తారు.
- వారిచ్చిన పేరులో మొదటి అక్షరాలను పరిశీలించి, తెలుగు వర్ణమాల లోని అక్షరాలు, గుణింతాల ఆధారంగా వరుస క్రమాన్ని నిర్ధారిస్తారు.
- జాతీయ పార్టీల అభ్యర్థులను గుర్తించి వారికి వరుస నంబరు కేటాయించిన అనంతరం గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీ అభ్యర్థులను నమోదు చేస్తారు.
- ఒకటి కన్నా ఎక్కువ రాష్ట్ర పార్టీల అభ్యర్థులుంటే వారికిచ్చిన పేరు వివరాలతో తెలుగు వర్ణమాలను అనుసరించి వరుసలో కేటాయిస్తారు.
- ఆ తర్వాత స్వతంత్ర అభర్థుల పేర్లను కూడా అదే పద్ధతిలో కేటాయిస్తారు.

మీ ఓటు ఎవరో వేశారా?

మహారాణిపేట (విశాఖ): ఎన్నికల్లో ఓటేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లే సరికి మీ ఓటు వేరేవారు వేసేశారా? అయితే దిగులుపడాల్సిన అవసరం లేదు. మీకు టెండర్ ఓటు వేసే హక్కును ఎన్నికల సంఘం కల్పించింది. ఈవీఎం ద్వారా కాకుండా పేపర్ బ్యాలెట్ ద్వారా ఓటేసే అవకాశం కల్పిస్తారు. టెండర్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను ప్రిసైడింగ్ అధికారులు ఫారం–17బీలో రికార్డు చేస్తారు. ఈ ఫారంలోని 5వ కాలమ్‌లో ఓటరు సంతకం/వేలి ముద్రను తీసుకున్న తర్వాత వారికి బ్యాలెట్ పత్రం అందజేస్తారు. ప్రత్యేక ఓటింగ్ కంపార్ట్ మెంట్‌లోకి ఓటరు బ్యాలెట్ పత్రాన్ని తీసుకెళ్లి తాము వేయదలచిన అభ్యర్థికి చెందిన ఎన్నికల గుర్తుపై స్వస్తిక్ ముద్ర వేయాల్సి ఉంటుంది. ఓటెవరికి వేశారో బయటకు కనబడని విధంగా బ్యాలెట్ పత్రాన్ని మడిచి కంపార్ట్‌మెంట్ బయటకి వచ్చి ప్రిసైడింగ్ అధికారికి అందజేయాలి. ఆ బ్యాలెట్ పత్రాన్ని టెండర్ ఓటుగా ప్రిసైడింగ్ అధికారి మార్క్ చేసి ప్రత్యేక కవర్‌లో వేరుగా ఉంచుతారు.


గ్రామీణం పట్టణం కలబోత

ఎన్నో ప్రత్యేకతలు పెందుర్తి సొంతం

ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న ప్రాంతం

ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి

మొత్తం ఓటర్లు	3,07,545
పురుషులు	1,52,592
స్త్రీలు	1,54,948
ఇతరులు	5





మట్టి వాసనతో చక్కటి గ్రామీణం.. ఆధునిక పోకడలతో అందమైన పట్టణం.. అదే పెందుర్తి నియోజకవర్గం. విజయనగర సామ్రాజ్యాన్ని పాలిస్తున్న కాలంలో శ్రీకృష్ణదేవరాయలు పెందుర్తి ప్రాంతంలో సేద తీరేవారని చరిత్ర చెబుతోంది. అనంతరం బ్రిటీష్ కాలంలో పెందుర్తి మండలం పెదగాడి రాణా కేంద్రంగా కప్పం కట్టించుకునేవారు. ఒకవేళ కప్పం కట్టకపోతే ఇక్కడే రాయికి కట్టి శిక్షలు విధించేవారని పెద్దలు చెబుతుంటారు. రాజుల కాలంలో పెందుర్తి ప్రాంతాన్ని పెదగాడి రాణాగా పరిగణించేవారు. కాల క్రమేణా బ్రిటిష్ కాలం నాటికి పెందుర్తిగా నామకరణం జరిగింది. నియోజకవర్గ పరిధిలోని పరవాడలో సముద్రతీరం ఉండడంతో స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉప్పు సత్యాగ్రహం పోరాటంలో భాగస్వామ్యమైంది. అలాగే మన్యం బిడ్డ అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా పెందుర్తిలో పలుమార్లు ప్రజల్లో చైతన్యం నింపేందుకు పర్యటించారని చెబుతారు. అలా స్వాతంత్ర్యం వచ్చాక రాజకీయ చైతన్యం కలిగిన ప్రాంతంగా పెందుర్తి గుర్తింపు తెచ్చుకుంది. ఎంతో మంది ఉద్ధండులు.. ఈ ప్రాంతంలో పుట్టి రాష్ట్ర స్థాయిలో రాజకీయంగా పేరుగాంచారు.

-పెందుర్తి

నియోజకవర్గ స్వరూపం

తొలుత పరవాడగా ఉన్న ఈ నియోజకవర్గం.. 2009లో నియోజకవర్గాల పునర్విభజన తర్వాత పెందుర్తి నియోజకవర్గంగా మారింది. ఓ రకంగా చెప్పాలంటే పరవాడ నియోజకవర్గానికి పెందుర్తిగా నామకరణం చేశారు. గతంలో పెందుర్తి నియోజకవర్గంలోని ప్రాంతాలన్నీ ప్రస్తుతం విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్నాయి. నియోజకవర్గంలో పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాలు పూర్తిగా, పెదగంట్యాడ మండలం(కొద్ది భాగం)తో పాటు జీవీఎంసీ 88, 93, 94, 95, 96, 97, 98 వార్డులు ఉన్నాయి. ఈ నియోజకవర్గానికి తూర్పున భీమిలి, ఉత్తరాన ఎస్.కోట(విజయనగరం), దక్షిణాన గాజువాక, విశాఖ పశ్చిమ, పడమరన మాడుగుల నియోజకవర్గాలు సరిహద్దులుగా ఉన్నాయి.

రాజకీయ పోరు

ఈ ప్రాంతం పరవాడ నియోజకవర్గంగా ఉన్నప్పుడు 1972, 1976లో కాంగ్రెస్ తరఫున బాటం శ్రీరామ్మూర్తి గెలుపొందారు. ముఖ్యమంత్రి టి.అంజయ్య క్యాబినెట్‌లో మంత్రిగా బాటం పనిచేశారు. 1983లో టీడీపీ నుంచి పైలా అప్పలనాయుడు గెలుపొందారు. ఆ తర్వాత 1985లో జరిగిన ఉపఎన్నికలో కూడా పైలా విజయం సాధించారు. 1989, 94, 99 వరుసగా బండారు సత్యనారాయణమూర్తి టీడీపీ తరఫున గెలిచారు. 2004లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన గండి బాబ్జీ బండారు వరస విజయాలకు బ్రేక్ వేసి ఘన విజయం సాధించారు. 2009లో జరిగిన నియోజకవర్గ పునర్విభజనతో పెందుర్తి నియోజకవర్గం ఏర్పాటైంది. 2009లో ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసిన పంచకర్ల రమేష్‌బాబు అనూహ్యంగా గెలుపొందారు. ఎన్నికల నామినేషన్ నాటికి పంచకర్ల ఎవరో కూడా నియోజకవర్గ ప్రజలకు తెలియదు. 2014లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి వైఎస్సార్ సీపీ అభ్యర్థి గండి బాబ్జీపై గెలుపొందారు. 2019లో వైఎస్సార్ సీపీ తరఫున అన్నంరెడ్డి అదీప్‌రాజ్ టీడీపీ అభ్యర్థి బండారుపై 29 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.


నియోజకవర్గ ప్రత్యేకలివే..

నియోజకవర్గంలోని ఏకైక రైల్వే స్టేషన్ పెందుర్తి పట్టణంలో ఉంది. ఇది 1962లో ఏర్పడింది. • దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన విశాఖ శ్రీశారదా పీఠం పెందుర్తిలోనే ఉంది. • మేహాద్రి గెడ్డ రిజర్వాయర్ పెందుర్తికి సమీపంలోనే ఉంది. • వెంకటాద్రి రోజురోజుకూ అభివృద్ధి పథంలో పయనిస్తోంది. • దేవిపురంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీచక్రాలయంలో రాజరాజేశ్వరి మాత కొలువై ఉంది. • సబ్బవరం మండలంలో జాతీయ లా యూనివర్సిటీ, జాతీయ మారిటైం వర్సిటీలు ఉన్నాయి. జాతీయ పెట్రో యూనివర్సిటీ తుది దశ నిర్మాణంలో ఉంది. • పరవాడ సముద్రతీరంలో ఉన్న ఎన్టీపీసీలో నాలుగు యూనిట్ల ద్వారా 2 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. • ఫార్మాసిటీలో 94 ఫార్మా సంస్థల ద్వారా మందులు, వైద్య పరికరాలు, ఇతర వైద్య పరమైన ఉత్పత్తులు ఉత్పత్తి చేస్తున్నారు. • పరవాడ సముద్ర తీరంలో 250 ఎకరాల్లో ఉప్పు సాగు చేస్తున్నారు.


దేవిపురంలోని శ్రీచక్రాలయం

2024 ఎన్నికల ముఖచిత్రం..

ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, జనసేన తరఫున పంచకర్ల రమేష్‌బాబు ప్రధాన అభ్యర్థులుగా బరిలో ఉన్నారు. అయితే పంచకర్ల అభ్యర్థిత్వంపై టీడీపీ నాయకత్వంతో పాటు స్థానికుల్లో వ్యతిరేకత ఉంది. పదేళ్లుగా నియోజకవర్గానికి దూరంగా ఉండి, కనీసం కరోనా వంటి సమయంలో కూడా పెందుర్తి వైపు పంచకర్ల ఏ రోజూ చూడలేదు. ఎన్నికలకు ముందు అభ్యర్థిగా తెరపైకి రావడంతో పెద్దగా ప్రజల్లో తిరిగిన దాఖలాలు లేవు. మరోవైపు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ బలంగా ఉంది. గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణ మూర్తిపై వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ 29 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించడమే దీనికి నిదర్శనం. ఈ ఐదేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాలతో ఎస్సీలు, బీసీలు, ఇతర మైనారిటీ వర్గాలు వైఎస్సార్‌సీపీకి బలమైన మద్దతుదారులుగా ఉన్నారు. దీంతో ఈ ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ వైపే మొగ్గ కనిపిస్తోంది.


పెందుర్తిలోని శ్రీశారదాపీఠం


పరవాడలోని సింహాద్రి ఎన్టీపీసీ